సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


పేజీలు : 4

శనివారం 7 నవంబర్ 2026

అభివృద్ధిని అభినందిస్తూ... జనం తీర్పు ఇస్తున్నారు..!!

.....నారా లోకేష్‌ను కలిసిన....బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి .

కదిరి నవంబర్ 6 సీమ వార్త.



విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని బీజేపీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన నూతన పుస్తకాన్ని నారా లోకేష్ కి బహుమతిగా అందజేశారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించారని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఈ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు కూటమి పార్టీలకు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి నేతలు కృషి చేస్తారని పేర్కొన్నారు.

బాబు విజన్‌కు సాక్ష్యం కియా..!!



.....కియా రాకతో పెనుకొండ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది.

....కియా అనుబంధ పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు.

....సేహో కియా షోరూం ప్రారంభించిన మంత్రి సవిత.

....కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి







పెనుకొండ నవంబర్ 6 సీమ వార్త

గుట్టూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సేహో కియా కార్ల షోరూమ్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యానికి మంత్రి అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశ్రామిక అభివృద్ధి విజన్‌తో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. కియా పరిశ్రమ రాకతో పెనుకొండ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కియా పరిశ్రమతో పాటు దాని అనుబంధ సంస్థల ద్వారా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తోందని తెలిపారు. గుడిపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పుట్టపర్తి లో ఫైటర్ జెట్ తయారీ వంటి భారీ పరిశ్రమలు - మిగతా3లో



నాణ్యమైన వైద్యం.....పేదలకు అందించడం లక్ష్యం..!!

.....పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

.....ఎస్వీఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పరిశీలించిన.... మంత్రి సవిత.

పెనుగొండ నవంబర్ 6 సీమ వార్త.





పెనుకొండ పట్టణంలోని ఎస్వీఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) మంజూరైన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. ప్రజలు ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్య చికిత్సలు పొందాలని మంత్రి సవిత సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో... పీఠం ఎవరిది..!!

.....ఓడి చెరువు జడ్పిటిసి త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది....?

....స్వతంత్ర అభ్యర్థి ఎఫెక్ట్ ఏ పార్టీకి

.....విజయం మాదే అంటున్న టిడిపి,వైసిపి శ్రేణులు.







ఓబులదేవరచెరువు (నవంబర్6)సీమవార్త:

ప్రస్తుత స్థానిక సంస్థల జడ్పిటిసి ఎన్నికల ఓటింగ్ ఘట్టం గురువారం ముగిసింది. అయితే శనివారం జరగబోయే ఓట్ల లెక్కింపు పై ఇటు వైసీపీ,అటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ గెలుపు పై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ప్రస్తుత అధికార పార్టీ తెలుగుదేశం హవా తమకే ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు తమ పార్టీ అభ్యర్థి సిరియాల ప్రసాద్ కు కలిసొచ్చే అంశమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.అందుకే ఓడి చెరువు మండల వ్యాప్తంగా అధిక శాతం ఓట్లు తమ పార్టీకే నమోదు అయ్యాయని గెలుపు ఖాయమని జడ్పిటిసి స్థానంతో పాటు 14 ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కచ్చితంగా సాధిస్తామని ఆ పార్టీ నాయకులు, వర్గాలు తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చుతున్నారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జడ్పిటిసి అభ్యర్థి రాజు నాయుడు గెలుపు లాంచనమే అంటున్నారు. రెండున్నర ఏళ్ల తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయా అంటున్నారు.ముఖ్యమంత్రి - మిగతా3లో

భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

టపాసుల వ్యాపారులకు డీఎస్పీ హెచ్చరిక

పులివెందుల నవంబర్ 6 (సీమ వార్త): దీపావళి పండుగ సందర్భంగా మానసంఖ్య భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని టపాసుల వ్యాపారస్తులకు డిఎస్పి మురళీనాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి దీపావళి పండుగను పురస్కరించుకొని పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో బాణసంచా (క్రాకర్స్) విక్రయించే వ్యాపారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలు సంబంధిత శాఖలు నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణసంచా విక్రయాల సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున, క్రాకర్స్ విక్రయదారులు క్రింది సూచనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు. క్రాకర్స్ విక్రయదారులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రతా సూచనలు వెల్లడించారు బాణసంచా విక్రయించడానికి సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ అవసరమైన అనుమతులు పొందాలి. లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయాలు నిర్వహించరాదు. సంబంధిత అధికారులు అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లు మరియు ఇతర ప్రమాదకర ప్రదేశాలకు సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేయరాదు. ప్రతి క్రాకర్స్ దుకాణంలో తప్పనిసరిగా ఇసుక బకెట్లు, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో దుకాణ సిబ్బందికి అవగాహన ఉండాలి. క్రాకర్స్ దుకాణాల వద్ద సిగరెట్లు, బీడీలు లేదా ఇతర పొగాకు ఉత్పత్తులను వినియోగించడం పూర్తిగా నిషేధం. దుకాణాల పరిసరాల్లో బహిరంగ మంటలు వెలిగించడం, వెల్డింగ్ పనులు నిర్వహించడం లేదా నిప్పు రవ్వలు ఏర్పడే పనులు చేయరాదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైరింగ్, పరికరాలు ఉపయోగించాలి. విద్యుత్ కనెక్షన్లు మరియు లైటింగ్ ఏర్పాట్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్రాకర్స్ నిల్వలను లైసెన్స్‌లో అనుమతించిన పరిమితికి మించి ఉంచరాదు. బాణసంచాను నిబంధనలకు విరుద్ధంగా అధిక పరిమాణంలో నిల్వ చేయరాదు. నిల్వ చేసిన బాణసంచాను సురక్షితమైన పద్ధతిలో ఉంచాలి. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాల్లోకి చిన్నపిల్లలు, అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దుకాణాల వద్ద పిల్లలు బాణసంచాతో ఆడుకోవడానికి లేదా వాటిని వెలిగించడానికి అనుమతించరాదు. క్రాకర్స్ దుకాణాల వద్ద ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. అత్యవసర వాహనాలు వెళ్లేందుకు అవసరమైన మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోరాదు. నిషేధిత బాణసంచా, అనుమతులు లేని పేలుడు పదార్థాలు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైన బాణసంచాను నిల్వ చేయడం లేదా విక్రయించడం చేయరాదు. అనుమతించిన శబ్ద పరిమితులు మరియు సమయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. పోలీస్, అగ్నిమాపక మరియు రెవెన్యూ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలకు క్రాకర్స్ విక్రయదారులు పూర్తిస్థాయిలో సహకరించాలి. అధికారులు సూచించిన భద్రతా చర్యలను వెంటనే అమలు చేయాలి. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగ అని, అయితే బాణసంచా విక్రయాలు మరియు వినియోగం విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు.



కాబట్టి క్రాకర్స్ వ్యాపారులు కేవలం వ్యాపార ప్రయోజనాలకే పరిమితం కాకుండా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించి బాణసంచా విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. క్రాకర్స్ విక్రయదారులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా ప్రమాదరహితంగా జరుపుకోవాలని కోరారు

ఎంపీటీసీ, జడ్పిటిసి కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ.

ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి.



ధర్మవరం నవంబర్ 6 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రెండు కేంద్రాలలో ఎంపీటీసీ జడ్పిటిసి కౌంటింగ్ కార్యక్రమం ఉన్నందున, వాటికి సంబంధించిన సిబ్బందికి కౌంటింగ్ తీరుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆర్డిఓ రామా భూపాల్ రెడ్డి, డిడిఓ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువారం జరిగిన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు సజావుగా నిర్వహించామని, అదేవిధంగా కౌంటింగ్ కార్యక్రమాన్ని కూడా సమన్వయంతో విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రామగిరి మండలం, కనగానపల్లి,చెన్నేకొత్తపల్లి మండలానికి సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ఉంటాయని, తదుపరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ధర్మవరం మండలం బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని వారు తెలిపారు. ప్రతి మండలానికి ఆరు టేబుల్స్ ద్వారా కౌంటింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అదేవిధంగా హాజరైన కౌంటింగ్ సిబ్బందికి ప్రయోగాత్మకంగా కౌంటింగ్ కార్యక్రమాన్ని ఏ విధంగా చేయాలి అన్న విషయాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం 80 మంది కౌంటింగ్ సిబ్బంది తమ విధులను నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఎన్నికల ఫలితాల వివరాలను తెలియజేస్తామని తెలిపారు. ఈ కౌంటింగ్ కార్యక్రమానికి నలుగురు ఆర్వోలు ఉంటారని తెలిపారు. తదుపరి అన్ని మండలాలకు కౌంటింగ్ కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ దేవరాజ్, ఎంఈఓ గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి పెయింటింగ్ సామాగ్రి వితరణ

పులివెందుల, నవంబర్ 6 (సీమ వార్త): సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన మోదుపల్లి వెంకటప్రసాద్ (మణికంఠ ఫర్టిలైజర్స్) సేవాభావంతో ముందుకు వచ్చి, సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని సేవాసమితి నూతన భవన నిర్మాణానికి వితరణగా అందజేశారు. పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రహదారి మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌కు అవసరమైన పెయింటింగ్ పనుల నిమిత్తం సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని శుక్రవారం నూతన భవనం వద్ద వెంకటప్రసాద్ స్వయంగా అందజేశారు. ఈ సామాగ్రిని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. సమాజంలో అవసరమైన వారికి సేవలు అందించాలనే సంకల్పంతో 2010లో ప్రారంభమైన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత విద్యా బోధన, నేత్రదాన అవగాహన, నేత్రసేకరణ కేంద్రం ద్వారా



సేవలు, యువతకు నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ భవనం పూర్తయితే సేవాసమితి కార్యాలయంతో పాటు ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రసేకరణ కేంద్రం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఇలాంటి ప్రజోపయోగ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మోదుపల్లి వెంకటప్రసాద్ అందించిన రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రి భవన నిర్మాణంలో మరో ముఖ్యమైన పనిని పూర్తి చేసేందుకు దోహదపడుతుందని, ఆయనకు సేవాసమితి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి,సేవాసమితి సభ్యులు సురేష్, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, బండారు రాజు, మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లో పట్టపగలే దొంగతనం



సోమందేపల్లి నవంబర్ 6 సీమ వార్త సోమందేపల్లి మండల పరిధిలోని జగనన్న కాలనీలో శుక్రవారం పట్టపగలే దొంగతనం జరిగింది. కాలనీ లోని రవికుమార్ తన ఇంటికి తాళం వేసి మార్కెట్ వెళ్లగా దొంగలు ఇంటి పైకప్పు నుండి వచ్చి బీరువాను కొడవలితో కొట్టి లోపల ఉన్న రెండు జతల కమ్మలు, రూ “20 వేల రూపాయలు నగదు ఎత్తు వెళ్లారు. బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం నాకు న్యాయం చేయాలని వాపోయాడు.

“స్టూడెంట్ అసెంబ్లీ” విజేత హిమశ్రీ



పులివెందుల నవంబర్ 6 (సీమ వార్త): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జరిగిన నియోజకవర్గ స్థాయి స్టూడెంట్ అసెంబ్లీ లో పులివెందుల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. హిమశ్రీ మెదటి స్థానంలో నిలిచింది.ఈ విద్యార్థి 120 మార్కులు సాధించింది.ఈ విద్యార్థి గత సంవత్సరం జాతీయ ఉపకార వేతనాల పరీక్షలో జిల్లా లో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. స్టూడెంట్ అసెంబ్లీలో తర్వాతి స్థానాలలో అహోబిలాపురం విద్యార్థి ఆర్. అఖిల్, అంకాలమ్మగూడూరు విద్యార్థి ఏ. యస్మిత నిలిచినట్లు నిర్వాహకులు రవిచంద్రారెడ్డి, సెల్వరాజ్ లు తెలిపారు . వీరు జిల్లా స్థాయిలో జరిగే ప్రత్యేక శిక్షణ లో పాల్గొని, పిమ్మట వీరిలో ఒకరు అమరావతి లో జరిగే మాక్ అసెంబ్లీ లో పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే గా వ్యవహరించనున్నట్లు వారు వివరించారు.వీరి ఎంపిక పట్ల ఆయా ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

నేడే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు

రాజకీయ పార్టీల భవితవ్యాన్ని తేల్చనున్న ఓటర్ల తీర్పు!

గెలుపుపై ఎవరి ధీమా వారిదే.. అభ్యర్థుల్లో అంతులేని ఉత్కంఠ!.

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 06,(సీమ వార్త): చెన్నేకొత్తపల్లి మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 5 ఎంపీటీసీ స్థానాలు టీడీపీ కి ఏకగ్రీవం అయిన సంగతి తెలిసినదే.వీటిలో బసంపల్లి ఎంపీటీసీ కనుముక్కల గ్రామానికి చెందిన మద్దిలేటి రమణ,చెన్నేకొత్తపల్లి రెండవ ఎంపీటీసీ గా ఎన్.ఎస్ గెట్ కు చెందిన నాగరాజు, మెడాపురం ఒకటవ ఎంపీటీసీ మెడా పురం కు చెందిన పసల లక్ష్మీకాంత, నాగస ముద్రము ఎంపీటీసీ గా ఇదే గ్రామానికి చెందిన దండు ఓబులేసు, వెంకటంపల్లి ఎంపీటీసీ గా పైలబోయలపల్లి గ్రామానికి చెందిన వై. అరుణ వీరు ఏకగ్రీవం అయ్యారు.మిగిలిఉన్న 8 ఎంపీటీసీ స్థానాలకు అలాగే ఒక జడ్.పి టీ సి స్థానాలకు గాను టీడీపీ అలాగే వైసిపి పార్టీల తరఫున 18 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. పోటీలో వున్న వారు చెన్నేకొత్తపల్లి ఒకటవ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున మాడెం సూర్యనారాయణరెడ్డి, వైసిపి తరఫున దుర్గం పూడి శ్రీనివాసరెడ్డి,(ఎస్.టి. డి) గంగినేపల్లి ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున శీలం ఫణీంద్ర , వైసిపి తరఫున చిల్లా శివయ్య, ఓబులంపల్లి ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున ఏజ్జే మల్లమ్మ, వైసిపి తరఫున డోలా ఆదిలక్ష్మమ్మ, న్యామద్దెల ఒకటవ ఎంపీటీసీ టీడీపీ తరఫున రాములమ్మ, వైసిపి తరఫున ఈశ్వరమ్మ, న్యామద్దెల రెండవ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున కత్తేపెద్దన్న, వైసిపి తరఫున బిల్లె అనసూయ, ప్యాధిండి ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున గుజ్జరి కల్యాణి వైసిపి తరఫున పూజారి గంగమ్మ, ముష్టికోవెల ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున బూడిద నాగలక్ష్మమ్మ, వైసిపి తరఫున తలారి జ్యోతి,అలాగే మేడా పురం రెండవ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున వెట్టి నరసింహ మూర్తి, వైసిపి తరఫున పులేటిపల్లి మల్లికార్జున లు పోటీలో నిలచియున్నారు. అలాగే మండల జడ్ పి టీ సి స్థానానికి టీడీపీ తరఫున ప్యాధిండి గ్రామానికి చెందిన ఎం .శివలక్ష్మి, వైసిపి తరఫున వెంకటంపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమిగారి హేమలత లు పోటీలో వున్నారు. వీరందరి స్థానిక సంస్థల ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్న నేపథ్యంలో చెన్నేకొత్తపల్లి మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఓటర్ల తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందోనని అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు చేసిన హామీలు, రాజకీయ





పార్టీల వ్యూహాలు, ఓటర్ల ఆదరణకు నేడు ఫలితాల రూపంలో పరీక్ష ఎదురుకానుంది. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారా? వ్యక్తిగత ఆదరణకు ప్రాధాన్యత ఇచ్చారా? రాజకీయ పార్టీల ప్రభావానికి మొగ్గు చూపారా? అన్నది ఫలితాలతో తేలనుంది.మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ సరళి, ఓటర్ల స్పందనపై అభ్యర్థులు ఇప్పటికే తమదైన అంచనాలు వేసుకుంటున్నారు. గెలుపుపై కొందరు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తుండగా, మరికొందరిలో ఓటమి భయం కనిపిస్తోంది. ముఖ్యంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఫలితాలు ఆయా రాజకీయ పార్టీల భవిష్యత్ వ్యూహాలకు దిశానిర్దేశం చేయనున్నాయి.ప్రజాస్వామ్యంలో ఓటరే అసలైన నిర్ణేత. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన అభ్యర్థులు ఎంతవరకు నిలబెట్టుకుంటారో వేచి చూడాలి. మొత్తానికి నేటి ఓటర్ల తీర్పు ఎవరికి రాజకీయ పదవులను కట్టబెడుతుందో, ఎవరికి నిరాశను మిగులుస్తుందో మరికొద్ది గంటల్లో స్పష్టం కానుంది.

నేడు రైల్వే కేంద్ర మంత్రి సోమన్న మడకశిర ku రాక

మడకశిర నవంబర్ 6 సీమ వార్త



మడకశిర ప్రజల చిరకాల రైలు కల సాకారం దిశగా మరో ముందడుగు పడింది. మడకశిర రైల్వే స్టేషన్‌కు శనివారం ఉదయం 10 గంటలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి సోమన్న విచ్చేయనున్నారు. ఈ పర్యటనలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొననున్నారు. వచ్చే మార్చి నాటికి మడకశిరకు రైలు సేవలు అందుబాటులోకి వస్తాయనే ఆశలు ఈ ప్రాంత ప్రజల్లో కనబడుతోంది. మడకశిర ప్రాంత రవాణా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికే దిశగా ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రమాణం కంటే ముందే పరుగు.. జనార్ధన్ మార్క్ అభివృద్ధి

ఎనుములపల్లిలో సూర్యోదయానికి ముందే వెలిగిన 19వ వార్డు

శివాలయం, రామాలయం, బీసీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు

యువనాయకుడు,టీడీపీ కౌన్సిలర్ జనార్ధన్ కు ప్రశంసల వెల్లువ





పుట్టపర్తి, నవంబర్ 06 (సీమవార్త బ్యూరో) : టీడీపీ తరఫున గెలిచిన 19వ వార్డు కౌన్సిలర్ జనార్ధన్ ఇంకా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గెలిచిన మూడు రోజులకే వార్డు ప్రజలకు ఫలితం చూపించి, తెల్లవారుజాము 5 గంటలకే సిబ్బందితో కలిసి వార్డులోకి అడుగుపెట్టి, ఒక్కో దీపాన్ని స్వయంగా పర్యవేక్షించి ఏర్పాటు చేయించారు. శుక్రవారం తెల్లవారుజామున పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 19వ వార్డులోని శివాలయం, రామాలయం, బీసీ కాలనీ ప్రాంతాల్లో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. సూర్యుడు ఉదయించక ముందే వార్డు మొత్తం దీపాల వెలుగులతో నిండిపోయింది. చాలా కాలంగా వీధి దీపాలు లేక చీకట్లో నడవలేక ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంతాల్లో, ఒక్కో వీధిలో తిరిగి దీపాలు ఏర్పాటు చేయించారు జనార్ధన్. ఆయన వెంట వార్డు ప్రజలు కూడా ఉత్సాహంగా కదిలారు. ఉదయం నిద్ర లేచి చూసేసరికి తమ వీధులు దీపాల వెలుగులతో మెరుస్తుండటంతో వార్డు ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. "గెలిచిన మూడు రోజులకే, ప్రమాణం చేయకముందే ఇంత వేగంగా స్పందించిన నాయకుడిని ఇప్పటివరకు చూడలేదు. ఇది నిజమైన సేవ" అంటూ మహిళలు, పెద్దలు, యువత అందరూ టీడీపీ కౌన్సిలర్ జనార్ధన్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తూ ప్రశంసల వెల్లువ కురిపించారు.

పర్మిషన్లు తక్కువ.. విక్రయాలు ఎక్కువ!


అధిక ధరలతో సామాన్యులపై భారం..

తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

టి. సుండుపల్లి, నవంబర్ 6సీమ వార్త సుండుపల్లి మండల పరిధిలో టపాసుల విక్రయాలపై ప్రజల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. టపాసుల దుకాణాలకు అనుమతులు పరిమితంగా ఉన్నప్పటికీ, విక్రయాలు మాత్రం యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కొందరు వ్యాపారులు టపాసులను అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు. పండుగల సమయంలో టపాసులకు డిమాండ్ పెరగడంతో ఇదే అదనుగా భావిస్తున్న వ్యాపారులు ధరలను ఇష్టానుసారంగా పెంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాలకు టపాసుల కొనుగోలు భారంగా మారుతోంది.

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి





మడకశిర నవంబర్ 6 సీమ వార్త పట్టణంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కు అధికారులు ఏర్పాటు చేశారు, మడకశిర మండలంలో 17 ఎంపీటీసీలగాను 8 టేబుల్ ఏర్పాటు చేసి 24 మంది సిబ్బందిని నియమించి 6 మందిని రిజర్వులో ఉంచారు. అదేవిధంగా అమరాపురం మండలంలో 16 ఎంపీటీసీలో గాను ఎనిమిది టేబుల్లు ఏర్పాటు చేసి 24 మంది సిబ్బందిని నియమించి 6 మందిని రిజర్వులో ఉంచారు. గుడిబండ మండలంలో 15 ఎంపీటీసీలకు గాను ఎనిమిది టేబుల్లు ఏర్పాటు చేసి 24 మంది సిబ్బందిని నియమించి 6 మందిని రిజర్వుల్లో ఉంచారు. రొల్ల మండలంలో 11 ఎంపీటీసీలకు గాను ఎనిమిది టేబుల్ లో ఏర్పాటు చేసి 24 మంది సిబ్బందిని నియమించి 6 మందిని రిజర్వ్ లో ఉంచారు. అగలి మండలంలో 10 ఎంపీటీసీలకు గాను ఎనిమిది టేబుల్ లో ఏర్పాటు చేసి 24 మంది సిబ్బందిని నియమించి 6 మందిని రిజర్వులో ఉంచారు. ఎన్నికల కౌంటింగ్ కు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి కౌంటింగ్ నిర్వహణ చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

హాస్పిటల్‌లో ప్రసవంతో తల్లి, బిడ్డకు సంపూర్ణ రక్షణ



బొమ్మనహల్, నవంబర్ 6 (సీమవార్త): బొమ్మనహల్ మండల పరిధిలోని ఉద్దేహాల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో శుక్రవారం నిర్వహించిన సంచార వైద్య శిబిరంలో వైద్యాధికారి బి. వినూత గర్భిణులకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న గర్భిణులు అందోళన చెందకుండా సమీప ఆసుపత్రిలో ఉచితంగా ఐరన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, వైద్యుల సూచన మేరకు వాటిని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తల్లి, బిడ్డ ఆరోగ్య భద్రత దృష్ట్యా ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవడం సురక్షితమని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి. వినూత, పీహెచ్ఎన్ చిలకమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు జానకి, శారద, గోవర్ధన్, ఆశా కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

: జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్ల లెక్కింపులో నిబంధనలు తప్పనిసరి

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ.. పలు సూచనలు జారీ

పారదర్శకంగా, కచ్చితత్వంతో లెక్కింపు జరగాలి





పుట్టపర్తి, నవంబర్ 06 (సీమవార్త బ్యూరో) : జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తచెరువులోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 7వ తేదీన (శనివారం) నిర్వహించనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో విధులు నిర్వహించే సిబ్బంది తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ లో ప్రతి దశను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ఓట్ల లెక్కింపులో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలని తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా పూర్తయ్యేలా సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

వారపు సంతలో వెలగని విద్యుత్ దీపాలు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు





బొమ్మనహల్, నవంబర్ 6 (సీమవార్త): బొమ్మనహల్ మండల కేంద్రంలో ప్రతి వారం నిర్వహించే వారపు సంతలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంత జరిగే ప్రాంతంలో రాత్రి వేళల్లో చీకట్లు అలుముకోవడంతో ప్రజలు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు చీకట్లో నడవడానికి అవస్థలు పడుతున్నారు.ప్రతి వారం వందలాది మంది ప్రజలు సంతకు వచ్చి కూరగాయలు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. అలాంటి సంత ప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వారపు సంత జరిగే ప్రాంతంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

మతం పేరుతో మహిళలపై దాడులను సహించేది లేదు డి ఎచ్ పి ఎస్

మహిళలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి -- ఎం.ఆర్. హనుమంతు



మడకశిర నవంబర్ 6 తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా ఆల్మాస్‌గూడ ప్రాంతంలో క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరు మహిళలపై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటన అత్యంత బాధాకరం, అమానవీయం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి డి.హెచ్.పి.ఎస్.వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్. హనుమంతు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మతం పేరుతో మహిళలను అడ్డగించి, చెంపదెబ్బలు కొట్టడం, దుర్భాషలాడటం ఏ నాగరిక సమాజంలోనూ సమర్థనీయం కాదని. ఎవరికైనా మత ప్రచారం పై అభ్యంతరాలు ఉంటే పోలీసు లకు ఫిర్యాదు చేయాలి. అంతే గానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మహిళలపై దాడులకు పాల్పడటం రాజ్యాంగ విలువ లకు విరుద్ధమన్నారు,ఈ ఘటన లో మహిళలు నిజంగా మత మార్పిడికి పాల్పడ్డారా? లేదా? అన్నది విచారణలో తేలాల్సిన విషయం. ఆరోపణలు నిజమని నిర్ధారణ కాకముందే మహిళలపై దాడులకు పాల్పడటం దారుణం మత స్వేచ్ఛ,వ్యక్తిగత గౌరవం, మహిళల భద్రతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత.ఈ ఘటన పై మీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరు నింది తులను అరెస్టు చేసినట్లు వచ్చిన వార్తలను స్వాగ తిస్తున్నాం. అయితే,ఈ దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు,బాధిత మహిళలకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై కలదన్నారు.

శ్రీ సత్యసాయి బాబా జయంతికి గవర్నర్ ను ఆహ్వానించిన ఆర్.జే. రత్నాకర్

జస్టిస్ అబ్దుల్ నజీర్ కు జయంతి ఆహ్వాన పత్రికను అందజేసిన ట్రస్ట్

పుట్టపర్తిలో ఘనంగా జయంతి వేడుకలకు ప్రత్యేక భారీ ఏర్పాట్లు

భక్తుల సమక్షంలో పంచమూల్యాల సందేశ ప్రచారానికి ఘన సన్నద్ధత



పుట్టపర్తి, నవంబర్ 06 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలకు విచ్చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ను ఆహ్వానించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్ గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జయంతి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు తప్పకుండా రావాలని కోరారు. పుట్టపర్తిలో నిర్వహించనున్న జయంతి వేడుకల వివరాలను రత్నాకర్ వివరించారు. ఉత్సవాల ప్రాధాన్యతను గవర్నర్ కు తెలియజేశారు. భక్తుల భాగస్వామ్యం గురించి చెప్పారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. ప్రతి సంవత్సరం దేశ విదేశాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించనున్నారు. అందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతోంది. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనేవి పంచమూల్యాలు. వాటి సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే జయంతి ఉద్దేశ్యం. ఈ వేడుకలకు గవర్నర్ హాజరైతే మరింత ప్రత్యేకత వస్తుంది. ఉత్సవాలకు మరింత వైభవం చేకూరుతుంది. పుట్టపర్తి ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ట్రస్ట్ సన్నద్ధమైంది.

అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి నవంబర్ 06 (సీమ వార్త) యాడికి మండలకేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులందరికీ, అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతపురంలో నివాసం ఉంటున్నపాస్టర్ దారా జాన్ విల్సన్, భార్య విక్టోరియా, పెద్ద కుమారుడు థామస్, కోడలు అనిత, మనవరాలు బ్లేస్సివినొలియా, కెవిన్ మోజెస్, చిన్న కుమారుడు అబ్రాహాము వీరి కుటుంబాము యాడికి లోని అగాపే ఆశ్రమం ఉందని తెలుసుకుని, ఆశ్రమాన్ని గుర్తించి ఒక రోజైన వారికి అన్నదానం చేయాలని, కుటుంబంతో కలిసి వచ్చి ఆశ్రమంలోని పెద్దలకు, నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేయించి, అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించాలని కోరుకుంటూ, కృతజ్ఞతలు తెలిపారు.

వేములపాడు లో క్షయ వ్యాధి గుర్తింపు కోసం ఉచిత ఛాతి శిబిరం



యాడికి నవంబర్ 6 (సీమ వార్త) దేశవ్యాప్తంగా అమలవుతున్న క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో వైద్యాధికారులు డాక్టర్ దేవరాజన్, అప్పయ్య ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. టీబీ సూపర్వైజర్లు మన్సూర్ అలీ, దేవదాస్ లు దాదాపు 70 మందికి ఛాతి ఎక్స్ రేలు తీశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎక్స్ రే తీయడం వలన రోగికి క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర వ్యాధులను నిర్ధారించ వచ్చునని తెలిపారు... శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు సూచనలు సలహాలు ఇచ్చారు... ఇంకా ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్లు మన్సూర్ అలీ, దేవదాస్, ఏఎన్ఎం సబితా రాణి, దమయంతి, ఎం ఎల్ హెచ్ పి. శివ చందన, ఆశాలు ధనలక్ష్మి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో కౌంటింగ్ కోసం సర్వం సిద్ధం.

:- మండల కేంద్రంలో 5 మండలాల ఓట్ల లెక్కింపు.

:-కౌంటింగ్ కేంద్రాల్లో పకడ్బంది ఏర్పాట్లు.

:-కౌంటింగ్ పై ఎన్నికల అధికారి ఆనందకుమార్ ఆదేశాలు.





పెనుకొండ నవంబర్,6 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికలు 2026 లో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ కోసం పట్టణంలో ని పరిటాల డిగ్రీ కళాశాల లో సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గం లోని 5 పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల మండలాకు చెందిన కౌంటింగ్ జరగనుంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద డీఎస్పీ శివప్రసాద్,సీఐ శేఖర్ పకడ్బంది ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు అత్యంత పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల అధికారి ఆనందకుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి మండల కేంద్రంలో ప్రతి ఎంపీటీసీ కి 8 రౌండ్లు ఉంటాయని, 24 మంది కౌంటింగ్ సిబ్బంది ఉంటారు.కౌంటింగ్ రిజర్వు స్టాఫ్ 6 మంది ఉంటారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 114సెక్షన్ అమలు చేస్తూ మూడంచెల భద్రత ను ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డులు ఉన్న ఎన్నికల ఎజెంట్లు, సిబ్బందిని మాత్రమే ప్రాంగణాల్లోకి అనుమతిస్తారు. నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, అత్యవసర వైద్య సదుపాయం సిద్ధంగా ఉంచాలని అన్ని విభాగ అధికారులకు ఎన్నికల అధికారి ఆనంద కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

మడకశిరలో కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు అనుమతి కల్పించాలని ఆర్వోకు వినతి





మడకశిర నవంబర్ 6 సీమ వార్త పట్టణంలో ఒకేషనల్ జూనియర్ కళాశాల లో శనివారం జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థులకు, వారి ఎన్నికల ఏజెంట్లకు అనుమతి కల్పించాలని కోరుతూ మడకశిర ఆర్వో రిటర్నింగ్ అధికారిఐ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఆనందరంగారెడ్డి వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరంగారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన నిబంధనల ప్రకారం కౌంటింగ్ ఏజెంట్లతో పాటు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను అనుమతి కల్పించాలని కోరారు. కౌంటింగ్ హాలులో ఎన్నికల అధికారులు, ఎంపీడీవోతో పాటు కౌంటింగ్ ఏజెంట్లకే అనుమతి ఇస్తామని, అభ్యర్థులకు మరియు వారి ఎన్నికల ఏజెంట్లకు అనుమతి లేదని చెబుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని మెయిల్ ద్వారా స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు జిల్లా కలెక్టర్కు జిల్లా పరిషత్ సీఈఓ కి పంపడం జరిగిందని ఆర్వో దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మెమోకు సంబంధించి సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఈ విషయమై మెమోను ఈ-మెయిల్ ద్వారా పంపించడం జరిగింది. సదరు మెమోకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం వారు స్పందిస్తూ, మా మెయిల్ను జిల్లా కలెక్టర్ గారికి మరియు రిటర్నింగ్ ఆఫీసర్ కి ఫార్వర్డ్ చేసినట్లు తెలియజేస్తూ మాకు రిప్లై మెయిల్ ద్వారా సమాచారం అందించడం జరిగింది. దీనిపై ఆర్వో సానుకూలంగా స్పందించి, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థులు మరియు వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ వద్ద ఉండేందుకు అనుమతి కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రంలో చిన్న గదిలో ఒకేసారి 15 టేబుళ్లు ఏర్పాటు చేయడం వల్ల కౌంటింగ్ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, కాబట్టి కౌంటింగ్ ప్రక్రియను రెండు రౌండ్లుగా నిర్వహిస్తూ, టేబుళ్లను రెండు విడతలుగా విభజించి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మడకశిర మండల ఎంపీటీసీ అభ్యర్థులు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందరంగారెడ్డి, మాజీ ఏడీసీ బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ఎంపీడీవో మరియు ఆర్వో అధికారులను కలిసి కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సమస్యలను వివరించి, అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చెత్తకుప్పల్లో పందుల స్వైర విహారం:

అంటువ్యాధుల భయంతో ఆశ్రయ కాలనీ వాసులు.





పావగడ: నవంబర్ 6 సీమ వార్త పావగడ:: పట్టణంలోని శిరా రోడ్డు నుంచి ఆశ్రయ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ చెత్త పడి దుర్వాసన వస్తూ రోగాలకు నిలయంగా మారింది. పట్టణం లోని ఆశ్రయ కాలనీలో ఖాళీ స్థలాల ముందు ముళ్ల పొదలు పెరిగి, మురుగు కాలువలు నిండిపోయాయి. దుర్వాసనతో నివాసితులు తల్లడిల్లుతున్నారు. దోమలు, ఈగల బెడద ఎక్కువై డెంగ్యూ, మలేరియా, చర్మ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్న భయం నెలకొంది. చెత్త సేకరణ వాహనాలు సకాలంలో రాకపోవడంతో, పనికి వెళ్లే నివాసితులు ఇంటి చెత్తను రోడ్డు పక్కనే వేస్తున్నారు. చెత్త వేయడానికి సరైన చోట డస్ట్ బిన్లు లేకపోవడంతో రోడ్డు పక్కనే ప్లాస్టిక్, వ్యర్థాలు, ఆహార పదార్థాలు పడి, పందులు ఆహారం కోసం తిరుగుతున్నాయి. పిల్లలు, వృద్ధులు ఇదే దారిలో నడవాల్సి వస్తోంది. పందులు ఇంటి బైట ఉంచిన చెత్తను ఆహారం కోసం చెల్లాచెదురు చేస్తున్నాయని స్థానికులు ఆరోపించారు. పట్టణ పురపాలక అధికారులు చెత్త తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, నిర్ణీత స్థలంలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత పాటించాలని ఆశ్రయ కాలనీవాసులు డిమాండ్ చేశారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా బీజేపీ యువ మోర్చా 'భిక్షాటన' నిరసన

సోమశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వినూత్న నిరసన



బళ్లారి, నవంబర్6 సీమవార్త: నిత్యావసర వస్తువుల ధరలు మరియు బస్సు ఛార్జీలను పదేపదే పెంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బీజేపీ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని రాయల్ సర్కిల్ మరియు పాత బస్టాండ్ వద్ద 'భిక్షాటన' రూపంలో వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పండుగ సీజన్లో బస్సు ఛార్జీలను పెంచడం మరియు పాల ధరలను పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపిందని నిరసనకారులు ఆరోపించారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో రవాణా సంస్థల్లో బస్సుల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడిందని, చివరికి డీజిల్ కొనుగోలు చేయడానికి కూడా డబ్బు లేని పరిస్థితి నెలకొందని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో, బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు భిక్షాటన చేస్తూ ప్రజల నుంచి 'విరాళాలు' సేకరించారు. అలాగే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మరియు రవాణా శాఖ మంత్రి వంటి కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బళ్లారి నగర మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అడవి స్వామి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఆర్. పాల్గొన్నారు. వీరితో పాటు శరణగౌడ, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ ఎ., రూరల్ యువ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, నగర యువ మోర్చా అధ్యక్షుడు కేశవమూర్తి, రూరల్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అమరాపుర మంజునాథ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నిరసన సందర్భంగా సేకరించిన నిధులను రవాణా శాఖ మంత్రి కార్యాలయానికి చేరవేయాలని కోరుతూ, బళ్లారిలోని కె.కె.ఆర్.టి.సి మేనేజర్కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంలో మంజునాథ్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లికార్జున, ఎలుబెంచి అంజినీ తదితర బీజేపీ బాధ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్గా పి. కన్నన్ బాధ్యతల స్వీకరణ



బళ్లారి, నవంబర్6 సీమవార్త: విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్ (పరీక్షల విభాగం రిజిస్ట్రార్)గా ప్రొఫెసర్ పి. కన్నన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయపురకు చెందిన ప్రొఫెసర్ పి. కన్నన్, ప్రస్తుతం కర్ణాటక రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగంలో ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఆయన శుక్రవారం విశ్వవిద్యాలయ పరిపాలనా కార్యాలయంలో రిజిస్ట్రార్గా (మూల్యాంకనం) అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్గా పనిచేసిన ప్రొఫెసర్ ఎన్.ఎమ్. సాలియాను, రాష్ట్ర ప్రభుత్వం ఆయన మాతృ సంస్థకు తిరిగి పంపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, ఏర్పడిన ఖాళీ స్థానంలో ప్రొఫెసర్ పి. కన్నన్ను నియమించారు

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలన్నీ టీడీపీ కైవసం చేసుకుంటుంది

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే మాకు విజయాన్ని అందిస్తాయి

బొమ్మనహాల్, నవంబర్ 6 (సీమవార్త): మండలంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ పార్టీ అభ్యర్థులకు విజయాన్ని అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రేపు జరగనున్న ఓట్ల లెక్కింపులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులే విజయం సాధిస్తారని, మరోసారి మండలంలో తమ పార్టీ ఆధిపత్యం చాటుకుంటుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఓటర్లు మద్దతు తెలిపారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థులు, జడ్పీటీసీ అభ్యర్థితో పాటు మండల కమిటీ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, సీనియర్ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు, పీ అనిల్, పి మోహన్బాబు, పి నాగరాజు, పీ రమేష్, కొత్తపల్లి శ్రీనివాసులు తదితరులు టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి....మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి

.... పురం ప్రెస్ క్లబ్ లో....ముస్లిం ఐక్య వేదిక డిమాండ్.





హిందూపురం: నవంబర్ 6 సీమ వార్త. మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం సామాజిక వర్గం నుంచి 18 మంది కౌన్సిలర్ లు వివిధ పార్టీల తరుపున గెలుపొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సహృదయంతో ముస్లిం సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.హిందూపురం పట్టణం లోని ప్రెస్ క్లబ్ లో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూఖ్ ఖాన్ అధ్యక్షతన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయశీ, సామాజిక వర్గాల న్యాయం రాబోవు ఎన్నికలు ముస్లిం జనాభా దామాషా దృష్టిలో పెట్టుకొని ముస్లిం సామాజిక వర్గానికి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ముస్లిం సామాజిక వర్గానికి కేటాయించి ముస్లింల పట్ల తమకు ఉన్న నిబద్ధతను తెలియజేయలన్నారు కార్యక్రమంలో మౌలానా ఫయాజ్ మౌలానా వసీవుల్లా మౌలానా తన్వీర్. ఉబేదుల్లా హుసేన్. ఫ్రూట్ రెహమాన్. అహలే సున్నత జమాత్ షౌకత్. నాహీద.అల్తాఫ్.తదితర ముస్లిం ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

కౌంటింగ్ కు పటిష్ట భద్రత.. జిల్లా వ్యాప్తంగా పోలీసుల భారీ బందోబస్తు

సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా.. మూడంచెల భద్రతతో కౌంటింగ్ కేంద్రాలు

విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు పూర్తిగా నిషేధం

ఎస్పీ సతీష్ కుమార్ స్ట్రాంగ్ వార్నింగ్.. ఉల్లంఘిస్తే కఠిన కేసులే



పుట్టపర్తి, నవంబర్ 06 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా శనివారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల పోలీసు భద్రత ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా కేంద్రాలు, పరిసర ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేందుకు ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ ను సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని ఎస్పీ హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలులో ఉంటాయని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా సంచరించడం, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే పోస్టులు పెట్టడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కవ్వింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా బాధ్యులపై కఠినమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

వైసీపీ కార్యకర్త పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి



సోమందేపల్లి నవంబర్ 6 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వైసీపీ కార్యకర్త రవి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వైసీపీ కార్యకర్త (ఒబామా) రవి పై దాదాపు ఐదు మంది కట్టెలతో తలపై కొట్టగా తీవ్ర రక్తస్రావం అయ్యింది. హిందూపురం రోడ్డు లోని పెట్రోల్ బంక్ వద్ద దాడి ఘటన కాగా సోమందేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రవిని వైసీపీ నాయకులు బైక్ మీద తీసుకుని వెళ్లి ప్రధమ చికిత్స చేసి పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పురం లో.....నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు.





....ఏర్పాట్లపై ఎన్నికల సిబ్బంది తో సమీక్ష.

హిందూపురం: నవంబర్ 6 సీమ వార్త. ఓట్ల లెక్కింపులో ఇలాంటి తొందరపాటు ఒత్తిడిలకు గురికాకుండా నిశితంగా సమన్వయంతో పూర్తిచేయాలని ఆర్డిఓ ఆనంద్ కుమార్‌అన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి హిందూపురం పాలిటెక్నికల్ కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ ఆధ్వర్యంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మూడు మండలాల పోలీసు యంత్రాంగానికి సంబంధించి సీఐలు, ఎస్ఐలు ఎన్నికల సిబ్బంది , మూడు మండలాల రిటర్నింగ్ ఆఫీసర్స్. ఎంపిడిఓలు తాసిల్దారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు మండలాలకు చెందిన ఎన్నికల సిబ్బందికి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ, సిబ్బంది నియామకం, విధుల కేటాయింపు, పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై తగిన సూచనలు జారీ చేశారు.కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి అవాంఛనీయాలకు చోటు లేకుండా సమన్వయంతో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని తెలియజేశారు.

నాగార్జునసాగర్ వరదకాల్వలో విష రసాయనాలు..?


నల్గొండ : నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ వరదకాల్వలో నీరు రంగు మారడం, జలచరాలు చనిపోయి తేలడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ట్యాంకర్లతో రసాయనాలు పారబోసినట్లు అనుమానిస్తున్నారు. ఈ కాల్వ ద్వారా జిల్లాలోని ఎనిమిది మండలాలకు తాగు, సాగునీరు అందుతోంది. నీటిపారుదల శాఖ అధికారులు కాల్వను పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్యాంకర్లను గుర్తించేందుకు పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. రసాయనాల స్వరూపం, నీటిపై వాటి ప్రభావం ఇంకా తెలియాల్సి ఉంది.నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో నాగార్జునసాగర్ వరదకాల్వలో నీరు అకస్మాత్తుగా రంగు మారడం స్థానికంగా కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున ట్యాంకర్ల ద్వారా కాల్వలో రసాయనాలను పారబోసినట్లు గుర్తించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనాలు కలవడంతో కాల్వలోని నీటి రంగు మారడమే కాకుండా.. జలచరాలు చనిపోయి నీటిపై తేలడంతో పరిస్థితి తీవ్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాగునీరు, సాగునీటి అవసరాలకు ఉపయోగించే కాల్వలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రజల్లో భయాందోళనలకు కారణమైంది. నాగార్జునసాగర్ వరదకాల్వ ద్వారా నల్గొండ జిల్లాలోని ఎనిమిది మండలాలకు తాగునీరు, సాగునీరు అందుతోంది. ఇలాంటి కీలకమైన నీటి వనరులో గుర్తుతెలియని రసాయనాలు కలవడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. కాల్వ నీటిపై ఆధారపడే ప్రజలు, రైతుల అవసరాల దృష్ట్యా ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నీటి నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. అయితే, కాల్వలో కలిసిన రసాయనాలు ఏంటి, వాటి ప్రభావం ఎంతవరకు ఉంటుందనే అంశాలు ఇంకా స్పష్టతకు రావాల్సి ఉంది. సమాచారం అందుకున్న నీటిపారుదల శాఖ అధికారులు



ఘటనాస్థలానికి చేరుకుని కాల్వ పరిసరాలను పరిశీలించారు. దాదాపు అర కిలోమీటరు మేర కాల్వను పర్యవేక్షించారు. కోదాడ?జడ్చర్ల జాతీయ రహదారికి సమీపంలోని కొత్తగూడెం ప్రాంతంలో, కాల్వకు సుమారు 15 మీటర్ల దూరంలో రసాయనాలను పారబోసినట్లు గుర్తించినట్లు నీటిపారుదల శాఖ ఏఈ మల్లయ్య తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు.. కాల్వలో రసాయనాలు పారబోసిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వరదకాల్వ వెంట గస్తీని పెంచడంతోపాటు, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి ట్యాంకర్లను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పెద్దవూర ఎస్సై గోపాల్‌రావు తెలిపారు. రసాయనాలను ఎవరు, ఎందుకు పారబోశారనే కోణంలో దర్యాప్తు కొనసా గుతోంది. తాగు, సాగునీటికి ఉపయోగించే జలవనరుల్లో రసాయన వ్యర్థాలను పారబోయడం ప్రజారోగ్యంతోపాటు పర్యావరణానికి కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నీటి వనరుల పరిసరాల్లో పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేస్తామని చెబుతున్నారు.

కాంగ్రెస్ లో మారని తీరు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది అధికారంలో ఉన్నా, లేకపోయినా ఒకటే తీరు. అంతర్గత కుమ్ములాటలు పార్టీ ప్రతిష్టను మరింత దిగజారుస్తున్నాయి. అధికారంలో ఉన్నామన్న స్పృహ కూడా నేతల్లో లేకపోవడం విచారకరం. మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరూ దీనికి మినహాయింపు కాదు.తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య విభేదాలు బహిరంగంగా రగులుతున్నాయి. ఎన్ని సార్లు క్రమశిక్షణ కమిటీ ముందుకు వచ్చినప్పటికీ ఫలితం మాత్రం లేదు. ఇంకా కుమ్ములాటలు, కొట్లాటలు, విమర్శలు, ప్రతి విమర్శలతో తమకు తామే పార్టీని నాశనం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తూ పదవులను పొందిన వారే ఈ పనులకు పాల్పడుతుంటంతో హస్తం పార్టీని ఎవరూ రక్షించలేరన్నది అర్థమయింది. ప్రజలకు చికాకు కలిగించేలా వీరి పోకడలు నేటికీ కొనసాగుతున్నాయి. ఢిల్లీలో జరిగిన 'ఓట్ చోరీ' ర్యాలీ సమయంలో మంత్రి కి, ఎమ్మెల్యే కు మధ్య ఒక ఫైవ్ స్టార్ హోటల్‌లో తీవ్ర వాగ్వాదం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తదితర పదవుల నియామకాల విషయంలో వీరిద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుందని చెబుతున్నారు. దీంతో మంత్రిపై టీపీసీసీ నాయకత్వానికి, ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పీసీసీ పరిధిలో విచారణ జరుపుతున్నారు. ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్



కావడంతో పార్టీ పరువు బజారున పడినట్లయింది. గాంధీ భవన్ లో నేత అంటే ఓర్పు, సంయమనం పాటించాల్సిన సమయంలో కాంగ్రెస్ నేతలు కొట్లాటలకు దిగడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇది పార్టీకి ఇబ్బందికరంగా మారనుంది. పార్టీలో క్రమశిక్షణ లోపానికి ఈ ఘటన అద్దం పడుతుందన్నది పార్టీ నేతలే అంటున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్ రెడ్డి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 40 కోట్ల అభివృద్ధి బిల్లులు విడుదల కాకపోతే 30 వేల మందితో నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు మరికొందరు ఎమ్మెల్యేలు కూడా నిధుల కేటాయింపులు, టెండర్ల తీరుపై అసంతృప్తి వెళ్లగక్కారు. పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో తనకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదని, తనను పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలో గిరిజన మహిళా నేత సస్పెన్షన్‌పై ఆయన అభ్యంతరం తెలిపారు. దీనిపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ స్పందించి, పార్టీలోని ప్రతి ఒక్కరితో మాట్లాడి విభేదాలను సరిదిద్దుతామని తెలిపారు. మరోవైపు ఈ అంతర్గత కుమ్ములాటల వల్ల పరిపాలన గాడి తప్పుతోందని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా బీజేపీ యువ మోర్చా 'భిక్షాటన' నిరసన

సోమశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వినూత్న నిరసన



బళ్లారి, నవంబర్6 సీమవార్త: నిత్యావసర వస్తువుల ధరలు మరియు బస్సు ఛార్జీలను పదేపదే పెంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బీజేపీ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని రాయల్ సర్కిల్ మరియు పాత బస్టాండ్ వద్ద 'భిక్షాటన' రూపంలో వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.పండుగ సీజన్‌లో బస్సు ఛార్జీలను పెంచడం మరియు పాల ధరలను పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపిందని నిరసనకారులు ఆరోపించారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో రవాణా సంస్థల్లో బస్సుల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడిందని, చివరికి డీజిల్ కొనుగోలు చేయడానికి కూడా డబ్బు లేని పరిస్థితి నెలకొందని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో, బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు భిక్షాటన చేస్తూ ప్రజల నుంచి 'విరాళాలు' సేకరించారు. అలాగే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మరియు రవాణా శాఖ మంత్రి వంటి కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బళ్లారి నగర మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అడవి స్వామి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఆర్. పాల్గొన్నారు. వీరితో పాటు శరణగౌడ, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ ఎ., రూరల్ యువ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, నగర యువ మోర్చా అధ్యక్షుడు కేశవమూర్తి, రూరల్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అమరాపుర మంజునాథ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నిరసన సందర్భంగా సేకరించిన నిధులను రవాణా శాఖ మంత్రి కార్యాలయానికి చేరవేయాలని కోరుతూ, బళ్లారిలోని కె.కె.ఆర్.టి.సి మేనేజర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంలో మంజునాథ్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లికార్జున, ఎలుబెంచి అంజినీ తదితర బీజేపీ బాధ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు విజన్ కు సాక్ష్యం కియా..!!

-మొదటిపేజీ తరువాయి

వచ్చాయన్నారు.పరిశ్రమలు తమ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలని మంత్రి సూచించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా స్థానిక గ్రామాల్లో తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు తోడ్పాటు అందించాలని కియా యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ ఎండీ పేరు: హైంగ్మాన్ పార్క్ , కిమ్ గై సియోంగ్ , హుంజు పార్క్ ,జోంఘో ర్యూ ఇండియా నుండి బిజినెస్ హెడ్ ఇతర కంపెనీలు లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో... పీఠం ఎవరిది..!!

-మొదటిపేజీ తరువాయి

సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అంది స్థానని మాట తప్పారన్నారు. ఇంతవరకు నిరుద్యోగ భృతి,నిరుపేదలకు ఇంటి స్థలాలు గృహ నిర్మాణాల పథకం ఊసే లేదన్నారు.దీంతోపాటు మహిళలకు ఆర్థిక భరోసా కోసం ఇస్తానన్న నగదు పథకం కూడా ఇంతవరకు అమలు కాలేదు అన్నారు. చంద్రబాబు రెండున్నర ఏళ్ల పాలన ప్రజలకు బోర్ కొట్టింది అన్నారు. ఓడి చెరువు మండలంలో గతంలో ఎప్పుడు నమోదు కాని ఓటింగ్ శాతం ప్రస్తుతం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అత్యధిక ఎంపీటీసీ స్థానాలు గెలిచి ఎంపీపీ,జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఇందులో ఎలాంటి అనుమానం లేదనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. శనివారం జరిగే ఓట్ల లెక్కింపు ద్వారా వైసిపి ఆదిక్యత సాధించి జెండా ఎగరవేస్తుందని అన్నారు.అయితే జడ్పిటిసి అభ్యర్థుల త్రిముఖ పోటీ ఇక్కడ నెలకొనడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సాతర్ల మంజునాథ్ (వడ్డెర)బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు కావడంతో ఆసక్తి నెలకొంది.స్వతంత్ర అభ్యర్థి కూడా ప్రచారంలో భాగంగా మండల వ్యాప్తంగా గ్రామాల్లో తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. ఆయనకు పోల్ అయిన ఓట్లు ఏ పార్టీకి దెబ్బతీస్తాయో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ శనివారం జరిగే ఓట్ల లెక్కింపు ద్వారా అభ్యర్థుల గెలుపు ఓటములు బయటపడనున్నాయి. దీంతోపాటు ఓట్ల లెక్కింపు జరిగే కొత్తచెరువుకు అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు.వర్గాలు అక్కడికి వెళ్లి గెలుపు అనంతరం సంబరాలు చేసుకునేందుకు వ్యూహరచనలు కూడా సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

వరుస దారి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరె

మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితుల అరెస్ట్.. మరో నిందితుడి కోసం గాలింపు

సంగారెడ్డి జిల్లాలో మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటకలోని హుమ్నాబాద్‌లో జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించిన సంగారెడ్డి పోలీసులు

ఎయిర్ పిస్టల్ (నకిలీ తుపాకీ), 2-కత్తులు, నేరాలకు ఉపయోగించిన ద్విచక్రవాహనం, ఇతర వస్తువులు స్వాధీనం

నిందితులపై మహారాష్ట్రలో గతంలోనూ పలు దొంగతనాలు, దోపిడీ కేసులు నమోదు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి : జిల్లాలో నమోదైన వరుస దారి దోపిడీ కేసులను ఛేదించేందుకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు సీసీఎస్, జహీరాబాద్ సబ్ డివిజన్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టి, జిల్లాలో నమోదైన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హుమ్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఔఱ-65 పై జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించడం జరిగింది. ఈ కేసులకు సంబంధించి మహారాష్ట్రకు చెందిన ముగ్గురు కరుడుగట్టిన నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ముగ్గురు నేరస్తులు నేరం చేయడానికై మహారాష్ట్ర నుంచి యమహా బ్లూ కలర్ నెంబర్ ప్లేట్ లేని బైక్ పై బయలుదేరి నల్లని మాస్క్, స్వెట్టర్ లు, 2-కత్తులు బ్యాగ్ లో పెట్టుకొని, మరో వ్యక్తి ఎయిర్ పిస్టల్ ను కనబడకుండా దాచి పెట్టుకొని, తెలంగాణ వైపు వస్తుండగా, చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడ్గి చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేని యమహా బ్లూ కలర్ ఆర్ 15 బైక్ పై అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, సంగారెడ్డి జిల్లాలో జరిగిన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని హుమ్నాబాద్‌లో జరిగిన మరో దారి దోపిడీ కేసులో తమ ప్రమేయాన్ని వెల్లడించారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన కార్యక్రమంలో మంత్రి వివేక్

మంచిర్యాల : మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థికంగా